9

చక్రపాణి ఇంద్రలోక యాత్ర

ఇంద్రలోకం

దేవేంద్రుని మందిరం - ఇంద్రుడు కోపంతో బుసలు కొడుతూ అటూ యిటూ పచార్లు చేస్తూంటాడు....

రంభ చెంపకు చేయి చేర్చి విచారంగా ఆసనాన్ని ఆనుకుని నిలబడి వుంటుంది....

"అసలు నిన్ను భూలోకం పంపడం నా బుద్ధి తక్కువ....ఆ నారదుడి మాట విని యింత అనర్థం తెచ్చుకున్నాను.... ఎక్కడ దేవేంద్రలోకం! ఎక్కడ నీచమానవ లోకం! ఛీ ఛీ....చెప్పడానికైనా నీకు సిగ్గులేదా రంభా? .... నీవేనా యీవిధంగా మారావు?.... ఎంత అవివేకం! ఎంత అవమానం!"

"ఇందులో అవమానం ఏమున్నది ప్రభూ? - మానవులుకూడా ఎంతటి ప్రతిభావంతులో మీకు తెలియక అలా మాట్లాడుతున్నారు.... నిజమైన కళాసేవ చేసి తరించాలంటే మానవలోకంలోనే సాధ్యమవుతుంది. సరస్వతీదేవి అక్కడే స్థిరనివాస మేర్పరచుకున్నది.... మానవలోకంలోని సుఖదుఃఖాలూ, సౌఖ్య సంతోషాలూ మనకు లేవనిపిస్తోంది....

అన్నీ వుంటేనే జీవితం అనీ, మనం అమృతం తాగి ఎప్పుడూ మత్తుగా పడివుంటామనీ, మన జీవితాలు ఎందుకూ పనికి రావనీ చక్రపాణిగారు చెప్తుండేవారు."

"బుద్ధిహీనురాలా! అతడి పేరు నాదగ్గిర ఎత్తకు. నా విరోధిని మెచ్చుకుని నన్ను అవమానిస్తావా?"

"ఇందులో అవమానించడం ఏమున్నది ప్రభూ?.... మీ విరోధుల్ని ఎంతమందిని నేను లొంగదీసి మీ పాదాల ముందు పడవేయలేదు!.... ఎంతమందిని తపభ్రష్టులను చేయలేదు!.... కాని చక్రపాణిగారి విషయం అలా కాలేదు."

"అంటే చక్రపాణి మానవాతీతు డంటావా?"

"అనుకోవాల్సిందే!.... ఆయన మనిషి కాడు.... అయితే నా ఓటమికి అర్థంలేదుకదా ప్రభూ!...."

"మూర్ఖురాలా - ఆ సామాన్య మానవుడికి నీవు దాసోహం అన్నది చాలక నన్నుకూడా ఓటమిని ఒప్పుకో మంటావా?"

"అది ఓటమిగా నేను భావించడంలేదు ప్రభూ.... చక్రపాణిగారి మంచితనం చూసి నా అంతట నేనే ఆయన దగ్గిర వుండి కళాసేవ చేసి తరిద్దా మనుకున్నాను. నిజంగా నాదీ ఓ జీవితమేనా అనిపించింది.... నామీద నాకు రోత పుట్టింది.... ఎప్పుడూ మీ దర్బారులో నాట్యం చేయడం తప్ప నా జీవితానికి ఏవిధమైన అర్థం లేకుండా పోయింది....అక్కడ అనేకవిధాలయిన పాత్రపోషణలో నవరసాలూ నటనలూ చిందించే కళాజీవుల్ని గురించి విని నా మనసు ఉప్పొంగి పోయింది. చక్రపాణిగారిని వేష మిప్పించమని నేనే అడిగాను. అందులోనూ మంచి బరువైన పతివ్రత పాత్ర

యిచ్చారు.... నాకోసం ప్రాయించారు పాపం—నేను ఎంత పాపిని!.... చిత్రం పూర్తిచేయకుండా మధ్యంలోనే వచ్చేశాను— ఆయన నావల్ల ఎంత యిబ్బంది పడ్డారో!.... మోసగత్తెనని ఎంత నిందించారో!...."

"ఛీ! జ్ఞానహీనురాలా!.... యింకా నీ వా భూలోకం మరచిపోలేక పోతున్నావా? .... పైగా యిక్కడికి వచ్చినందుకు బాధపడుతున్నావా? .... నీవల్ల నారదాదుల దగ్గర నా కెంత అవమానం! .... ఆ నారదుడు వూరుకోడే? .... ముల్లోకాలలోనూ నా యీ అపజయాన్ని చాటుతాడే?.... యింతటైనా నీ వా భూలోకం సంగతి మర్చిపోయి నీ నిత్యవిధులు నిర్వర్తించు...."

"నావల్ల కాదు ప్రభూ! యిక నేను మీ దర్బారులో ఆడలేను. నేను భూలోకానికే పోతాను. నా కక్కడ కొత్త జీవితం కనిపించింది. నన్ను క్షమించండి; నన్ను వెళ్ళనివ్వండి...." రంభ కదుల్తుంది ముందుకు.... ఇంద్రుడు తటాలున అడ్డు నిలిచి "రంభా" అంటూ పెద్ద రంకె వేస్తాడు—

రంభ నిశ్చలంగా నిలబడి, "మీరు కేకలు వేసి ప్రయోజనం లేదు ప్రభూ!.... నా నిశ్చయం మారదు.... నేను చలనచిత్రాల్లో నటించితీరాలి.... నన్నాపకండి...." రెండడుగులు వేస్తుంది.

ఇంద్రుడు మళ్ళీ అడ్డునిలిచి కోపంతోనూ, అవమానంతోనూ కంపించిపోతూ, "నీ నిశ్చయం మారదా? నీ పట్టు విడవ్వా?"

"విడువలేను.... నా ఆశయం నెరవేరాలి.... నేను ఒక గొప్ప నటి ననిపించుకుని - అటు భూలోకానికీ, ఇటు

ఇంద్రలోకానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలి .... రంభ కేవలం నాట్యకర్త్రే కాదు.... అనిపించుకోవాలి.... అలాంటి పాత్ర యిచ్చారు చక్రపాణిగారు నాకు."

"ఛీ, దౌర్భాగ్యురాలా! .... ఆ సన్యాసి పేరెత్తకు నా దగ్గిర...."

"నారాయణ" అంటూ నారదుడు ప్రవేశిస్తాడు.

"ఏమిటి ఇంద్రా? రంభతో ఘర్షణ పడుతున్నట్లున్నావు.... ఏమైంది రంభా?"

ఇంద్రుడు కాస్త చల్లబడి. "చూడు నారదా! భూలోకంనుండి వచ్చినప్పట్నించీ మళ్ళీ నే వెళతాను భూలోకానికి అంటుంది."

"నారాయణ.... అందాకా వచ్చిందీ కథ? నే నప్పుడే చెప్పానుగదయ్యా? ఆ మానవులు అసాధ్యులు - అందులోనూ ఆ సినిమా జీవులు అఖండులని.... అయితే ఇంతకూ రంభ మళ్ళీ ఎందుకు వెళతానంటూంది?"

"ఎందుకా? నా విరోధి చక్రపాణి తీసే చిత్రంలో నటించడానికట...."

"నారాయణ .... నిజమే. మరి పాపం సగంలో మనిద్దరం వెళ్ళి రంభను తీసుకొచ్చామాయే - అయినా మళ్ళీ వెళ్ళి లాభం ఏమిటీ?.... రంభకు బదులు ఎవరిచేతనో ఆ పాత్ర వేయించి చిత్రం పూర్తి చేస్తున్నట్లున్నాడే?...."

"ఆఁ!.... నిజంగానా? హతవిధీ.... నే నెంతగానో ఆశపడ్డానే!.... ఎంతో కష్టపడి నటించానే.... మీ వల్ల నా నటనా జీవితం నాందిలోనే యీవిధంగా అయిందే! .... యిక నేను జీవించి ప్రయోజనం లేదు .... నేను ఆత్మహత్య చేసు

కుంటాను.... నేను జీవించను....'' అంటూ రంభ వెక్కి వెక్కి ఏడుస్తుంది.

ఇంద్రుడు ఖంగారు పడిపోతూ "నారదా! ఇప్పు దేది దారి! రంభకు పిచ్చి ఎలా వదుల్తుంది!...."

"నీవు పిక్చరు తీస్తే వదుల్తుంది...."

"పిక్చరా!.... అంటే?"

"అంటే ఏముంది ఇంద్రా?.... ఆ మానవులు చలన చిత్రాలు ఎలా తీస్తున్నారో అలాగే ఇంద్రలోకంలో నువ్వూ ఒక చిత్రశాల కట్టించు...."

"చిత్రశాల నేను కట్టించడమా! ఏమిటి, నారదా, మీ రనేదీ? అది మన కెలా సాధ్యం?...."

"ఆ వివరాలన్నీ చక్రపాణిని కనుక్కుంటే సరి...."

"నేనంటే కిట్టనివాడిని రంభకోసం 'అన్యధా శరణం నాస్తి' అంటూ అర్థించమంటావా?...."

"ఏం చేస్తాం, ఇంద్రా? మనకు తెలియని విషయాలు తెలిసినవాళ్ళను అడిగి తెలుసుకోవడంలో తప్పు లేదు ..."

ఇంద్రుడు బరువుగా నిట్టూర్పు విడిచి, "అయితే యిప్పుడు న న్నేం చేయమంటారు, నారదా?...."

"ఏం లేదు....తక్షణం ఆ చక్రపాణిని పిలిపించి యిక్కడే ఒక చిత్రశాల కట్టించే ఏర్పాట్లు చేయి....రంభ కోసం నీవే యిక్కడ చలన చిత్రాలు తీయవచ్చు.... అందుకు కావలసిన పరికరాలూ, యితర వివరాలూ చక్ర పాణి చెప్తాడు. అతడు ఎలా చెప్తే అలా చేయి....ఏం రంభా?....

"అవును, స్వామీ....మీరు చెప్పింది చాలా బాగు న్నది....చక్రపాణిగారు మన ఇంద్రలోకానికి రావాలేగాని,

వస్తే వారు మన కన్నీ వివరాలూ చెప్తారు....'' అంటూ సంతోషంగా చెప్తుంది రంభ....కోపం దిగమింగుకుని కొర కొర చూస్తాడు ఇంద్రుడు....

"నారాయణ!....ఆ ఏర్పా ట్లేవో వెంటనే చూడు ఇంద్రా!...."

"సరే, ప్రారబ్ధం మహామహులకే తప్పలేదు.... ఇంతకూ ఆ మానవుడిని యిక్కడికి ఎలా తీసుకురావడం?.. అతడు ఒట్టి మొండివాడే!....పిలి స్తే రాడే!...."

"నిజమే!....పిలి స్తే వచ్చేమనిషి కాడు—నిద్ర పోతూండే సమయంలో మంత్ర శక్తితో తీసుకురావల సిందే....నేను వెళ్ళొ స్తాను....'నారాయణ'.

భూలోకం

చక్రపాణిగారి గది....చక్రపాణిగారు నిద్రపోతుం టారు....నిద్దట్లో కలవరిస్తాడు....''ఏం క దది!....అది కద యీడు కాపీ గొట్టాడు....అసలుకద ఛండాలం....గుండమ్మ కద బాగ లేదన్నాడు గదాడు!....''అని గొణుగుతూ ఒత్తి గిలి పడుకుంటాడు .... మంచం కదుల్తుంది .... మరుక్షణం అదృశ్యమౌతుంది....

ఇంద్రలోకం

చక్రపాణిగారు మెళకువ వస్తూనే కండ్లుకూడా తెరవ కుండా మంచంపక్క టీపాయి వుందనుకుని సిగరెట్ డబ్బా కోసం చెయ్యి చాస్తాడు....పండ్లూ ఫలహారాలూ చేతికి తగు ల్తాయి....గొణుక్కుంటూ లేచి కూర్చుంటాడు .... ఎదురుగా ఒక పెద్ద వెలుగల్లే ఇంద్రుడు కనిపిస్తాడు....అంత వెలుగు చూడలేక ఒకచేయి కండ్ల కడ్డుంచుకుని విసుగ్గా —

"ఎవర్నువ్వు!....''అంటాడు.

"నేను ఇంద్రుడిని...."

"అట్టనా!..అప్సరేగానీ నా సిగరెట్ డబ్బా చూశావా?..

ఇంద్రుడు వెలవెల బోతాడు.

మరుక్షణం రత్నాలపెట్టెలో బంగారుచుట్టలు తెచ్చి చక్రపాణి గారికి అందించబోతాడు సేవకుడు.

"అబ్బే! యిదేంటి ఛండాలం! నాకు స్టేటెక్స్ ప్రెస్ కావాల...."

ఇంద్రుడు "చిత్తం" అంటూ అర్థం కాక సేవకుడి వేపు చూస్తాడు.... సేవకుడు అదృశ్యమౌతాడు....

"అప్సరే. నే నెక్కడున్నా నిప్పుడూ?"

"చిత్తం, ఇంద్రలోకంలో...."

"అట్టనా!....అయినా న న్నెందుకు తెచ్చావ్ యిక్కడికి!....అస ల్నువ్వు ఇంద్రుడివేనా లేక వేషం వేశావా?.."

ఇంద్రుడు చిన్నబుచ్చుకుని, "వేషం కాదు....నేను దేవేంద్రుణ్ణి...."

"పైన ఆ 'దేవ' ఎందుకులే ...ఒట్టి ఇంద్రుడంటే చాల్టా!....అప్సరేగానీ నా సిగరెట్ డబ్బా ఏదీ?...."

"చిత్తం, యిదుగో" అంటూ సేవకుడు చక్రపాణి గారికి సిగరెట్ డబ్బా అందిస్తాడు....

"అగ్గి పెట్టేదీ!...."

"తమరు ధూమపానం చేయండి....నా శక్తితో దానంతట అదే వెలుగుతుంది...."అంటాడు ఇంద్రుడు.

"దీనికి నీ బోడి శక్తెందుకూ? అగ్గి పుల్లతో పోయేదానికి!....అగ్గిపు ల్లెలిగించకపోతే సిగరెట్ తాగినట్టుండదు...అగ్గిపె ట్టొకటి తెప్పిచ్చు...."

"చిత్తం...."

మరుక్షణం అగ్గిపెట్టె చక్రపాణిగారి చేతి కందిస్తాడు సేవకుడు. చక్రపాణిగారు సిగరెట్ వెలిగిస్తూ, "అవును గానీ, నా క్యాఫీ కావాల్నే! దొరుకుద్దా?..."

"చిత్తం.... తెప్పిస్తాను...." అంటూ ఇంద్రుడు సేవకునివైపు చూస్తాడు....

"అస్సరేగానీ, బాత్‌రూ మెక్కడా?....అస లుందా బాత్ రూము?...."

"చిత్తం...." ఇంద్రుడు తిరిగి చూస్తాడు. ఇద్దరు సేవకులు వస్తారు...

చక్రపాణిగారు మంచం దిగి కాళ్ళు కింద పెడతాడు.

"అరెరె నా చెప్పులేయీ?.... యిదేంటి కాళ్ళకింద యింత మెత్తగుంది?...."

"అది పూలరెక్కల రత్న కంబళం..."

"కాళ్ళకింద పూరెక్కల కార్పెట్టేంటి ఛండాలం... గొర్రె బొచ్చుది దొరకదు మీకూ...."

ఇంద్రుడు చక్రపాణిగారివేపు అయోమయంగా చూస్తాడు....

"అన్నట్టు రంభేదీ? బాగుందా?...." అని చక్రపాణి గారు అడుగు తుండగానే రంభ ఒక స్థంభంచాటునుండి పరుగెత్తుకొచ్చి ఏడుస్తూ చక్రపాణిగారి పాదాలమీద పడుతుంది..

ఇంద్రుడు అవమానంతో ముఖం తిప్పు కుంటాడు... చక్రపాణిగారు కాస్త యిబ్బందిపడుతూ, కాళ్లు వెనక్కి లాక్కుని...." యిదేంటి సినిమాలో సీనులాగా?....లేలే ... బాగున్నావా?....పతి వ్రతేషం కావాలని కోరికోరి ఏసిం దానివి సగంలోనే మాయమైనావే?...."

రంభ లేచి నిలబడి "అందుకే క్షమించ మంటు న్నాను....నా తప్పేలేదు చక్కన్నగారూ, తప్పంతా వారిది," అంటూ ఇంద్రుణ్ణి చూపిస్తుంది... ఇంద్రుడు కోపాన్ని దిగిమింగి తలవంచు కుంటాడు....

"సరేలే, దానికి నువ్వేడవడం ఎందుకూ?....ఎనకటికి ఎవతో మొగుణ్ణి గొట్టి ఏడ్చిందంట....పిచ్చెరు సగంలో నువ్వొచ్చేసి నందుకు ప్రౌఢ్యాస రేడవాలిగాని నువ్వే డుస్తావేం?....వుండు, బాత్‌రూము కెళ్ళొస్తా...." అంటూ సేవకులవెంట నడుస్తాడు....

"ఎంత విరసుడు!.... ఎంత అరసికుడు!.... ఛీ ఛీ ఛీ.." అంటూ తల కొట్టుకుంటాడు, ఇంద్రుడు.

పారిజాతవనం

ఇంద్రుడు, రంభ, చక్రపాణిగారూ ఆసీనులై వుంటారు. సేవకుడు నవరత్నాలు పొదిగిన పాన పాత్రల్లో అమృతం నింపి తీసుకొచ్చి వారి ముందుంచుతాడు.... ఇంద్రుడు సగౌరవంగా చక్రపాణిగారికి ఒక అమృతపాత్ర నందివ్వబోతాడు....అది చూస్తూనే "ఇదేటీ....చండాలం.... యిదెవుడు తాగుతాడు?.... నా కిదొద్దు.... స్కాచ్ విస్కీ వుంటే తెప్పిచ్చు...." అని నసుగుతాడు చక్రపాణిగారు.... ఇంద్రుడు వెలవెలబోతాడు....

"అవును ప్రభూ!....చక్కన్నగారికి అమృతం అంటేనే అసహ్యం...." అంటుంది రంభ. ఇంద్రుడు రంభను మింగేట్లు చూస్తాడు. మరుక్షణం 'స్కాచ్‌విస్కీ బాటిల్' గ్లాసుతోసహా చక్రపాణిగారి పక్కనున్న టేబిల్‌మీద కని పిస్తుంది. ఒక చేత్తో సిగరెట్ కాలుస్తూ మరొక చేత్తో విస్కీ గ్లాసు తీసుకుంటాడు. ఇంద్రుడు అమృతం సేవిస్తూ, రంభను

కూడా తీసుకోమంటాడు. చక్రపాణిగారు కోప్పడతారు ఒద్దని సంజ్ఞతో చెప్తుంది రంభ.... ఇంద్రుడి కండ్లు నిప్పు కణాల్లా ఎఱ్ఱబడతాయి.

"ఇంతకీ నన్నెందుకు తీసుకొచ్చినట్టు?.... చెప్పనే లేదే!"

"మీతో ఒక గొప్ప పనివుండే తీసుకొచ్చాం, చక్కన్నగారూ!" అంటుంది రంభ.

"నాతో మీ కేం పని? .... ఊఁ!.... అన్నట్టు నా కవతల షూటింగుందే! .... పదిగంటలకి నే నక్క డుండాల్నే...."

రంభ ఖంగారుపడిపోతూ, "చక్కన్నగారూ! మీరు యింత త్వరగా వెళ్ళడానికి వీల్లేదు. మీరు కొంతకాలం వుండి యిక్కడ నాకోసం చిత్రం తీసే ఏర్పాట్లు చేయించాలి.... ఏదికావాలన్నా క్షణంలో సమకూర్చగల ఇంద్ర లోకం యిది...."

"క్షణంలో మీ రేంజేసినా, కథనీ, టెక్నిషియన్లనీ క్షణంలో తయారు జేయలేరే?........ మాయం జెయ్యడం, మాయంగావడం లాంటి తేలికపన్లు గావియ్యన్నీ.... అయినా మీ కెందు కా స్టుడియోలూ, పిక్చెర్లూ - పన్లేనిపనిగాక పోతే.... ఊఁ!...."

ఇంద్రుడు తలపట్టుకుని ఒక్క నిట్టూర్పు విడుస్తాడు...

రంభ అనునయంగా కాస్త చక్రపాణిగారి దగ్గరకు జరిగి "నాకోసమే చక్కన్నగారూ! భూలోకంనుండి వచ్చినప్పట్నుండీ నాకు నటించాలనే కోర్కె తీవ్రరూపం దాల్చింది. మీ చిత్రంలో మీరు చెప్పినట్లు విని ఎంతో ఉత్సాహంతో నటించాను.... ఎన్నో కలలు కన్నాను.... కాని ఆ చిత్రం పూర్తిచేసే భాగ్యం నాకు లేకుండా పోయింది...."

"దాని కింత గొడవెందుకూ?....మళ్ళీ నువ్వే అక్కడి కొస్తేపోలా! .... అక్కడే ఏదో ఒకేషం ఏస్తే పోయేదానికి. నీ ఒక్కదానికోసం యింత దూరంలో వేరే స్టుడియో ఎందుకూ?...."

"పర్వాలేదు చక్కన్నగారూ! నాకోసం దేవేంద్రులు ఏంకావాలన్నా సమకూరుస్తారు....ఒక్క స్టుడియోఏమిటి.."

"అస్సరేలే.... ఇంద్రుడు నీ చేతులో వున్నాడని నువ్వు పది స్టుడియోలు కట్టించొచ్చు.... కాని యిక్కడి కొచ్చి పిక్చెరు తీసేవాడుదుండొద్దూ?.... పైగా యిక్కడ ఏంగావాలన్నా అక్కణ్ణించే రావాలాయె - ఎందుకొచ్చిన పీకులాట....ఏదో వేషం యిప్పిస్తా....ఊం!...."

రంభ సంతోషపడిపోతూ -

"మీ రెలా చెప్తే అలా చేస్తాను చక్కన్నగారూ...." అంటుంది....

ఇంద్రుడు గాభరాపడిపోతూ -

"అదికాదు చక్రపాణిగారూ! రంభ లేకపోతే ఇంద్ర లోకంలో కళేముంటుంది?....

"లేకపోతే పోద్ది....కళకోసం నీ పరువు పోగొట్టు కుంటావా?.... నీలాంటోళ్ళు పిక్చెర్లనీ స్టుడియోలనీ మొద లెడితే కళ కాస్తా కంపొద్ది.... గవర్నమెంటోళ్ళు సినిమాలు తీయించినట్టుంటది ..."

ఇంద్రుడు ఏం సమాధానం చెప్పాలో తోచక రంభ వైపు చూస్తాడు....

"పోనీ వారు యీ విషయంలో కలగజేసుకోరు లెండి.... మనం చెప్పినట్లు వింటారు ... అన్ని ఏర్పాట్లూ మీరే చేయండి చక్కన్నగారూ...."

"చెత్త జేస్తా నంటావ్.... అంతేగా?... అసలున్నవ్వు ఎటువంటోడివంట?.... ఆ తల్లేని రాక్షసులు అరణ్యాలూ, కొండలూ, గుహలూ పట్టుకుని బ్రతుకుతుంటే, వాళ్ళని జూసి నువ్వు యింత దూరాన్నుంచే ఒణుకుతుంటివి.... ఊఁ!.... వాళ్లొచ్చి నిన్నేం అవస్తలు పెడుతున్నారంట?.... అసలు వాళ్ళు తల్చుకుంటే నినిక్కడుంచి ఎప్పుడో పీకేసే వాళ్ళంటా నేను...."

ఇంద్రుడు చిన్నబుచ్చుకున్ని వెనక్కి జరుగుతాడు. రంభ సంభాషణ మార్చడానికి ప్రయత్నిస్తూ....

"పోనీ మన బృహస్పతుల వారిచేత వ్రాయిద్దామా?...." అంటుంది....

"ఏంటి! నీ జాతకమా?.... సినిమాకథ ఆ ముసలోడేం రాస్తాడు?....అయ్యన్రాస్తే ఆయన లాంటోళ్ళు జూడాల్సిందే...."

ఇంద్రుడు కాస్త భయపడుతూనే "చూడండి చక్రపాణిగారూ! భూలోకంలో కత్తి యుద్ధాలూ, నాట్యాలూ వుంటే చిత్రాలు రాణిస్తాయని రంభ చెప్పింది....మరి మనకు రంభతోబాటు ఊర్వశీ, మేనాకా, తిలోత్త మాది నాట్యకత్తెలెందరో వున్నారు—"

"వాళ్ళాడితే ఎవడు జూస్తాడు నువు దప్పితే?.... ఏనాటి మేనక! ఏనాటి తిలోత్తమ!....నీ దగ్గిర 'పెన్షన్' తీసుకుని బతికే ఆ ముసలోళ్ళచేత ఏం ఆడిస్తావులే....ఏదన్నా సెంటిమెంటుండాల కథలో....లేదాంటే గుండమ్మకథలాగా నన్నా వుండాల....అయ్యన్నీ మీరేం తీస్తారుగానీ, ఏదన్నా గొప్పోడికథ తీస్తే బాగుంటది....ఊఁ!...."

"గొప్పవాడి కథా? .. గొప్పవాడి కథంటే!...." అవి ఇంద్రుడు పూర్తిచేయక ముందే -

'నువు గాదులే.... ఏదన్నా గొప్ప గుణాలుండే రాక్షసుడి కథ తీస్తే బాగుంటది.... ఊఁ!...."

ఇంద్రుడు కోపంతోనూ, అవమానంతోనూ కంపించి పోతాడు లోలోపలే....

రంభ కాస్త గాభరా పడుతూ -

"అదికాదు చక్రన్నగారూ, గొప్పగుణాలు రాక్షసుల్లోఎలా వుంటాయి?.... దేవతల్లో వుంటాయి...."

"అని మీరు చెప్పుకోవాల్సిందే.... గొప్పగుణాలుండే రాక్షసుల్లేరూ? చెప్ప మంటావా?-ఊఁ!....బలి నీదిసుకో....! బలి ఎటాంటోడు!..ఊఁ!... ఎంత గొప్పోడు!..ఆడి కాలి గోటికి పోల్దే మీ ఇంద్రుడు!....వాడు తనకంటే గొప్పో డవుతున్నా డనంగానే వాణ్ణి పాతాళానికి తొక్కించిందాకా నిదరబోలేదే యితను....బలిని పాతాళానికి తొక్కినా అతని కీర్తి ఆకాశానికి ఎగిసింది....ఊఁ!....యీ రోజు బలి గొప్ప దాతంటారుగాని, ఇంద్రు ణ్ణెవురు జెప్పు కుంటారు!.... సోదిలో గూడా రాడే! ఊఁ!...."

రంభ ఇంద్రుడి ముఖం చూస్తుంది .... ఇంద్రుడు అగ్ని పర్వతంలా కుములు తుంటాడు లోలోపలే....రంభ చూపులు కిందికి దించుకుని, "మరి బలిచక్రవర్తి కథకు మాటలూ, పాటలూ కావాలిగా?....వాళ్ళంతా...."

"అక్కణ్ణించి రావాల్సిందే....అంతేగాదు, యింకా శానామంది రావాలి.... టెక్నిషియన్సూ, మ్యూజికోళ్లూ, కెమెరా, సౌండ్ ఎక్విప్‌మెంటూ, లైట్లూ, లైట్ బాయిసూ,

ప్రేటేక్ వాళ్ళు. మిగతా ఆర్టిస్టు లందరూ అక్కడ్ణించి రావల్సిందే.... యిక్కడో శ్శెవరూ పనికిరారు....

"ఎందుకని చక్కన్నగారూ....? యిక్కడగూడా ఎందరో కళాకారు లున్నారే!...." అంటుంది రంభ కాస్త రోషంతో....

"వుండొచ్చుగానీ, మా 'నేటివిటీ' రాదుగా! అట్టను కుంటే మద్రాసులో ఆర్టిస్టులూ, టెక్నీషియన్లూ లేకనా - ఎక్స్ట్రా దగ్గర్నుంచీ బొంబాయినించే రావాలంటారు - మెద్రాసులో హి. దీ పిక్చర్ తీసే బొంబాయోళ్ళంతా.... ఎవడి భాష వాడికి గొప్ప.... ఊం!.... రంభ తప్ప మిగతా అంతా మా వోళ్ళు రావాల్సిందే..." అని చక్రపాణిగారు అంటూండగానే అయిదుగురు గంధర్వులు 'ఆర్క్ లైట్స్'లా కండ్లు ...దిరేంత ...వెలుగుతో అక్కడ ప్రత్యక్షమై, ఇంద్రుడు ...లో ఏదో చెప్తారు—

వెంటనే ఇంద్రుడు రౌద్రాకారంతో చివాల్న లేచి ...రా! నేనెంత మూర్ఖుణ్ణి! మతిలేని రంభకోసం ... కోల్పోయాను. అజ్ఞానంలో పడి అంతా ... నా ఇంద్రత్వాన్నే కోల్పోయే పరిసి... ఈ అనర్థం అంతా యీ దౌర్భాగ్యు... అని ఇంద్రుడు ఆవేశ... ...పీగా మిగిలిన విస్కీ ...డతారు.

"అంతేకాదు దేవేంద్రా, యీ మాయలమారి, మ
లందర్నీ యిక్కడకు రప్పించగలదు. తర్వాత మ
స్థానం వుండదు. మానవులంటే వానరజాతి. ఇంద్ర
ధ్వంసం చేస్తారు. ఇతడిని తక్షణం పంపివెయ్య
అంటూ గంధర్వులు చెప్తూండగానే,

"ఇదుగో యీ క్షణమే," అంటూ ఇంద్రుడు
పడుతూ మత్తుగా కూర్చున్న చక్రపాణిగారి చెయ్యిపట్టి
ఆసనంలోంచి లాగి కింద పడేస్తాడు....

తన గదిలో నిద్రపోతున్న చక్రపాణిగారు
క్కున మంచంమీదనుంచి కిందపడి గొణుక్కుంటూ
కూచుంటాడు

* * *

మామూలుప్రకారం 'యువ'కు దీపావళి
టెలిఫోన్ చేశారు చక్రపాణిగారు - తనే నేరుగా
అడగా లనుకున్నాననీ, రావడానికి కాలు బెణికి
పోతున్నాననీ చెప్పారు,

"బాత్‌రూంలో జారిపడ్డారా?"
"అబ్బే నిద్దట్లో మంచంమీదినించి ఎవరో
- ఎప్పుడూ పళ్ళేదట్టా," అన్నారు

నాకూ నవ్వొచ్చింది. బహు
డు తోసేసివుంటాడు అ
" జ్ఞాపకం వచ్చి....